28న జిల్లాస్థాయి యువజనోత్సవాలు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 21: జిల్లా స్థాయి యువజనోత్సవాలను ఈనెల 28న స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 15 నుంచి 29 ఏండ్ల లోపు యువత పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ప్రథమ స్థానం సాధించిన జట్టును జిల్లాస్థాయిలో ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన వారిని జాతీయ స్థాయి పోటీలకు పంపుతామని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 25లోగా కలెక్టరేట్‌లోని జిల్లా యువజన క్రీడల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. వివరాలకు 9493594388, 7396313741 సంప్రదించాలని సూచించారు.

దుర్గామాత నూతన ఉత్సవ కమిటీ ఏర్పాటు

నిజాంపేట, సెప్టెంబర్ 21: నిజాంపేటలోని హనుమాన్ ఆలయంలో దుర్గామాత నూతనంగా ఉత్సవ కమిటీ శనివారం ఏర్పాటైంది. కమిటీ అధ్యక్షుడిగా వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కరుణాకర్, కోశాధికారిగా చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శిగా రాజు, సభ్యులు ఎంపికయ్యారు.

ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

రామాయంపేట, సెప్టెంబర్ 21: ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ దవాఖాన ల్యాబ్ టెక్నీషియన్ ఆంజనేయులు అన్నారు. శనివారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. విచ్చలవిడిగా లైంగిక సంపర్కాలకు పోకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హిమజ్యోతి, మల్లేశం, సిబ్బంది రవి ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

రేగోడ్, సెప్టెంబర్ 21: కొన్ని మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని ఏఈ యాసిన్ అలీ శనివారం పేర్కొన్నారు. రేగోడ్‌తో పాటు మర్పల్లి, కొత్వాల్‌పల్లి, జగిర్యాల గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు.

పెద్ద చెరువు కట్టపై బుంగ పూడ్చివేత

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 21: మండలంలోని సూరాంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పెద్ద చెరువుకట్ట తూం వద్ద భారీ బుంగ పడింది. దీంతో చెరువులోని నీరు వృథాగా పోతున్నది. గ్రామస్తుల సమాచారం మేరకు తహసీల్దార్ మన్నన్, ఎస్సై నారాయణ చెరువు కట్ట వద్దకెళ్లి పరిశీలించారు. జేసీబీని తెప్పించి కట్టపై పడిన బుంగను పూడ్చి వేసి నీటి వృథాను అరికట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం|| అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.
NT-332617

వెంటనే కావలెను

★ వ్యవసాయ రంగంలో అనుభవం మరియు డ్రోన్ స్ప్రే యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించి ఒప్పించగలిగే నైపుణ్యం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రదేశం: సంగారెడ్డి, కామారెడ్డి, సం|| సెల్: 9032527297.
NTZ-334401

వెంటనే కావలెను

★ Small/Medium తరహా DGCA సర్టిఫికేట్ కలిగి ఉండి 1 సంవత్సరం అనుభవం కలిగిన అగ్రిడ్రోన్ పైలట్ కావలెను. విద్యార్హత: ఇంటర్మీడియట్/డిగ్రీ కలిగినవారు సంప్రదించండి. సెల్: 9032527297.
NTZ-334402

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

BUSINESS OFFER

★ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

- సిద్ధి వినాయకుడి కృపతో ప్రజలంతా బాగుండాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చిలిపిచెడ్,సెప్టెంబర్ 21: కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గౌతాపూర్ గ్రామానికి చెందిన మన్నె పండరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం బీఆర్ఎస్ బీమా చెక్కును ఎమ్మెల్యే స్వగృహంలో మృతుడి భార్య కృష్ణవేణికి అందజేశారు. ఎమ్మెల్యేతో నాయకులు విఠల్, భీమయ్య, శంకరయ్య, మనోహర్‌రెడ్డి, అశోక్ ఉన్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట, సెప్టెంబర్ 21: సిద్ధివినాయకుడి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోమారం గ్రామంలో యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి నిమజ్జనానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు దొంతిరెడ్డి సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, భిక్షపతిరెడ్డి, యంగ్ మెన్ అసోసియేషన్ సభ్యులు, మండప నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

శివ్వంపేట: గోమారంలో వినాయక నిమజ్జనంలో ఎమ్మెల్యే



చిలిపిచెడ్‌లో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొల్చారం, సెప్టెంబర్ 21: మండలంలోని పోతన్ శెట్టిపల్లి చౌరస్తా వడ్డెర కాలనీకి చెందిన ముద్దంగుల దుర్గమ్మ కారు ప్రమాదంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ నాయిని వెంకట్‌గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నగదు అందించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో

శివ్వంపేటలో నివాళి అర్పిస్తున్న పద్మశాలీలు

రామాయంపేటలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

రామాయంపేట/శివ్వంపేట, సెప్టెంబర్ 21: రామాయంపేటలోని భక్త మార్కండేయ ఆలయంలో జిల్లా అధ్యక్షుడు మ్యాకల జయరాములు నేతృత్వంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. శనివారం బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయంలో తొలితరం ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణానాయక్ ఉన్నారు. శివ్వంపేటలో మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

సూర్యప్రకాశ్‌కు కాళోజీ పురస్కారం

నర్సాపూర్, సెప్టెంబర్ 21: తెలంగాణ మహిళా సాహిత్య, సాంస్కృతిక సంస్థ ఏటా అందించే కాళోజీ పురస్కారానికి ప్రముఖ కవి, రచయిత డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్‌రావు ఎంపికయ్యారు. మండలంలోని కాగజ్‌మద్దూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని భారత్ స్కౌట్స్ భవనంలో ఆదివారం జరిగే సభలో ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు.

సూర్యప్రకాశ్‌రావు

చిలిపిచెడ్: గన్యతండా నుంచి మల్లక్క చెరువు తండాకు వెళ్లే రోడ్డు

ఈ దారులకు మోక్షమెప్పుడో?

- పట్టించుకోని పాలకులు

రామాయంపేట/చిలిపిచెడ్, సెప్టెంబర్ 21: తండాల రోడ్లు చిత్తడవుతున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. గిరిజనుల నడక నరకప్రాయంగా మారింది. చిలిపిచెడ్ మండలంలోని గన్యతండా నుంచి మల్ల క్క చెరువు తండాకు వెళ్లే మట్టి రోడ్డు గుంత లు పడి ప్రమాదకరంగా మారింది. చినుకు పడితే ఈ దారిపై వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మట్టిరోడ్డుపై తండాకు, గౌతాపూర్‌కు వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు నరకయాతన పడాల్సి ఉంటుంది. ఈ దారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నా అధికారులు స్పందించడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడంతో రోడ్డు పనులు ఆగిపోయాయని మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ తెలిపారు. రామాయంపేట మండలం దంతెపల్లి జేమ్లా తండా రోడ్డు చిత్తడిగా మారడంతో డీసీఎం వాహనం బురదలో కూరుకుపోయింది. శనివారం ఉదయం జేమ్లా తండావాసుల సహాయంతో బురదలో కూరుకుపోయిన వాహనాన్ని బయటకు తీశారు. తండాలకు బీటీ రోడ్లు వేస్తే ప్రయాణ బాధలు తప్పుతాయని, ఇం దుకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని గిరిజనులు వేడుకుంటున్నారు.

రామాయంపేట: బురద మయంగా మారిన జేమ్లా తండా రోడ్డు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మెదక్, (నమస్తే తెలంగాణ)/పాపన్నపేట, సెప్టెంబర్ 21: కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 8 నెలలు గడిచినా ఇప్పటివరకు రాష్ట్రంలో ఫీజు బకాయిలు చెల్లించలేదని, మంజూరు చేయాలన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు.

విద్యార్థులకు ఐడీ కార్డుల అందజేత

విద్యార్థికి ఐడీకార్డు ఇస్తున్న దాతలు

నర్సాపూర్, సెప్టెంబర్ 21: మండలంలోని నాగులపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పీఏసీఎస్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ శివకుమార్ శనివారం ఐడీ కార్డులు అందజేశారు. ప్రైవేట్ మాదిరిగానే ప్రభుత్వ పాఠశా ల విద్యార్థులకు ఐడీ కార్డులు ఉండాలనే ఉద్దేశంతో అందజేసినట్లు తెలిపారు.

సైబర్ వలలో ప్రైవేటు ఉద్యోగి

విడతల వారీగా రూ.14.84 లక్షలు పోగొట్టుకున్న బాధితుడు

తూప్రాన్, సెప్టెంబర్ 21: సైబర్ వలలో పడి ఓ ప్రైవేటు ఉద్యోగి ఏకంగా లక్షల రూపాయలు పోగొట్టుకున్న ఘటన తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. తూప్రాన్‌కు చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగి షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టేందుకు జూలై 11 గూగుల్‌లో సెర్చ్ చేశాడు. దీంతో అతడి నెంబర్‌కు ఎంఎస్‌సీ కేపిటల్ పేరుతో మెసేజ్ వచ్చింది. అందులో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని బాధితుడిని నమ్మబలికారు. దీంతో బాధితుడు జూలై 31న సైబర్ నేరగాళ్లు పంపిన అకౌంట్ నెంబర్‌కు నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బులు పంపాడు. ఇలా దశల వారీగా రూ.10,94,589లు డిపాజిట్ చేశాడు. ఈ నెల 17న బాధితుడు తాను పంపిన డబ్బులు తిరిగి తీసుకుంటానని ప్రయత్నించాడు. దీంతో సైబర్ నేరగాళ్లు రూ.3,89,589 చెల్లిస్తే మొత్తం డబ్బులు ఇస్తామని తెలిపారు. దీంతో బాధితుడు రూ.3,89,589లను పంపాడు. వాటితో పాటు మరికొంత పంపాలని సైబర్ నేరగాళ్లు కోరడంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళ అదృశ్యం

లష్కర్ నాగమణి

శివ్వంపేట, సెప్టెంబర్ 21: మహిళ అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శివ్వంపేటకు చెందిన లష్కర్ నాగమణి (50) ఈ నెల 18న మతిస్థిమితం లేక ఇంటి నుంచి బయటకెళ్లి తిరిగిరాలేదు. పొలం వద్దకు వెళ్లి భర్త సాయంత్రం ఇంటికి వచ్చేసరికి నాగమణి కనిపించలేదు. దీంతో పరిసర ప్రాంతాలు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. ఆమె భర్త లష్కర్ నర్సింలు ఫిర్యా దు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకు ని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మురుగు నీటిలో మిషన్ భగీరథ పైపులైన్

చిలిపిచెడ్, సెప్టెంబర్ 21: మండలంలోని గన్య తండాలో ప్రజలకు తాగు నీరు అందించే ట్యాంక్ దగ్గర మురుగు నీటిలోనే మిషన్ భగీరథ పైపులైన్ వేసిన దృశ్యం.



స్వచ్ఛత హీ సేవలో భాగస్వాములు కావాలి

- ప్లాస్టిక్ నియంత్రణలో భాగస్వాములు కావాలి
- పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి
- సమస్యల పరిష్కారానికే గ్రామ సభల నిర్వహణ

రామాయంపేట/నర్సాపూర్/మెదక్ మున్సిపాలిటీ/మెదక్‌రూరల్ సెప్టెంబర్ 21: రామాయంపేట నాల్గో వార్డులో తడి, పొడి చెత్తను వెంటవెంటనే డంపుయార్డులకు తరలించాలని వార్డు ఆఫీసర్లు శిరీష, నవనీత పేర్కొన్నారు. శనివారం రామాయంపేటలోని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా వార్డులను పరిశీలించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని గిరిజన మహిళా గురుకుల కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థినులు ఇందిరా గాంధీ స్టేడియం పరిసరాలను శుభ్రపరిచిన ట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాదేవి తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్ తెలిపారు. మెదక్ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంఈవో, ఎంపీడీవో కార్యాలయాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నిజాంపేట మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహించామని నందగోకుల్ గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కంపెయిన్‌లో భాగంగా అర్బన్ పార్కు నుంచి నర్సాపూర్ ఫారెస్ట్ రహదారి వెంబడి శ్రమదానం చేశారు. అడవి మార్గం వెంబడి ఇరువైపులా ప్లాస్టిక్ బాటిళ్లు, పాలిథిన్ కవర్లను సేకరించి మున్సిపల్ సిబ్బందికి అప్పగించారు.

మండల సమాఖ్యలో 16వ వార్షిక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో శ్రీనివాసరావు

కొల్చారం, సెప్టెంబర్ 21: కొల్చారం మండల సమాఖ్యలో 16వ వార్షిక మహాసభ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ సహజ వనరుల ఆధారంగా జీవనోపాధి పెంచుకోవాలన్నారు. భవిష్యత్తులో పేదరికాన్ని పారదోలేలా గ్రామ సంఘాలు పనిచేయాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తిలో భాగంగా రుణాలు ఇప్పించడం, ప్రతి సంఘంలో అరశాతం ఎన్‌పీఏ కన్నా తక్కువ ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో 20 కుటుంబాలకు రూ.10 వేల నుంచి 30 వేల వరకు ఆదాయం వచ్చేలా వ్యాపారం చేయాలన్నారు. సామాజిక ప్రగతికి ప్రతి సభ్యురాలు తన బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. సమావేశంలో డీపీఎంలు జాన్ కెనడి, ఐబిఫామ్ డీపీఎం ప్రకాశ్, ఎంపీడీవో కృష్ణవేణి, ఏపీఎం సుశీల్వ, సీసీలు వెంకటేశ్, సబిత, విజయలక్ష్మి, తనుజ, సూపర్‌వైజర్ శశికళ, అకౌంటెంట్ లాస్య, సంఘాల సభ్యులు ఉన్నారు.

బీజేవైఎం మెదక్ అసెంబ్లీ కన్వీనర్‌గా సాయికుమార్

మెదక్‌రూరల్, సెప్టెంబర్ 21: బీజేవైఎం మెదక్ అసెంబ్లీ కన్వీనర్‌గా మాగ్దుంపూర్ గ్రామానికి చెందిన కంచం సాయికుమార్‌ను నియమించారు. ఆయనకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీశ్ పటేల్, ప్రధాన కార్యదర్శి హనుమంతు, భరత్‌రామ్, నియమక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ప్రభాకర్ ఉన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీశ్

అండర్-16లో చాంపియన్ మెదక్ జిల్లా

క్రీడాకారులకు కప్‌ను అందజేస్తున్న సీఎం ఓఎస్డీ రవీందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 21: ఉస్మానియా యూనివర్సిటీలో రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మెదక్ జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. అండర్-16 విభాగంలో రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నది. శుక్రవారం అథ్లెటిక్స్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఓఎస్డీ రవీందర్‌రెడ్డి హాజరై కప్ అందజేసినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, మదన్‌మోహన్ తెలిపారు. రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, యూనివర్సిటీ స్పోర్ట్స్ ఇన్‌చార్జి రాజేశ్, టీమ్ కోచ్ పృథ్వి పాల్గొన్నారు.

పాఠశాలలో వసతులు కల్పించండి

ఎనగండ్ల జడ్పీహెచ్ఎస్ హెచ్ఎంకు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

కొల్చారం, సెప్టెంబర్ 21: మండలంలోని ఎనగండ్ల జడ్పీహెచ్ఎస్‌లో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లి దండ్రులు హెచ్ఎం వెంకటరమణాచారికి వినతి పత్రం అందజేశారు. శనివారం పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు కూర్చోడానికి బల్లాలు లేవని, తరగతి గదుల్లో నల్లబల్లాలు లేవని, కరెంటు బోర్డులకు విద్యుత్తు సరఫరా కావడంలేదని, పదో తరగతి విద్యార్థులకు గణితం, హిందీ పుస్తకాలు రాలేదని, అటెండర్లు లేరని తెలిపారు. సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు మల్లేశం, సుజాత, మహేశ్, బ్రహ్మం, సాయిలు, మాధవి, లక్ష్మి, కల్యాణి పాల్గొన్నారు.

ఆటోను బైక్ ఢీకొని వ్యక్తి మృతి

ఖమర్ మృతదేహం

అల్లాదుర్గం, సెప్టెంబర్ 21: జాతీయ రహదారి 161 ప్రమాదానికి గుర్తై ఒకరు మృతి చెందిన ఘటన అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో ముప్పారం శివారులో శనివారం జరిగింది. ఎస్సై ప్రవీణ్‌రెడ్డి కథనం ప్రకారం.. టేక్మాల్ మండలానికి చెందిన మహ్మద్ ఖమర్(51), అరవింద్‌తో కలిసి పెద్దశంకరంపేటకు మోటారు సైకిల్‌పై వెళ్లి, వస్తున్న క్రమంలో ముప్పారం శివారులోని జాతీయ రహదారి 161 బ్రిడ్జిపై ముందు వెళ్తున్న ఆటోను ఢీకొట్టాడు. దీంతో ఖమర్ తలకు, కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. అరవింద్ స్వల్ప గాయపడ్డాడు. వీరిని జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఖమర్ చికిత్సపొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుడి భార్య ఫరీనాబేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సుగుణలో ట్రాన్స్‌ఫర్లు ఆపాలి: సీఐటీయూ

సుగుణ ఫుడ్స్ పరిశ్రమ ఎదుట నిరసన చేస్తున్న కార్మికులు

శివ్వంపేట, సెప్టెంబర్ 21: మండలంలోని శభాష్‌పల్లి పంచాయతీలో గల సుగుణ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికుల ట్రాన్స్‌ఫర్లు ఆపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం అక్రమ ట్రాన్స్‌ఫర్లను నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనన మాట్లాడుతూ సుగుణ పరిశ్రమ యాజమాన్యం మొండి వైఖరితో కంపెనీలో గుర్తింపు పొందిన యూనియన్‌తో చర్చలు జరపకుండా కార్మికులను ట్రాన్స్‌ఫర్ల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి జే.యాదగిరి, కోశాధికారి వై.కుమార్, ఇంద్రేశ్, రమాకాంత్, భాస్కర్, యాదగిరి, పోచయ్య ఉన్నారు.

మోటర్లు పెట్టడంతోనే నీటి ఇబ్బందులు

నల్లా నీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, సెప్టెంబర్ 21: మున్సిపాలిటీలోని 6, 7వ వార్డుల్లో మోటర్లు పెట్టడంతోనే నీటి సమస్య ఏర్పడుతున్నదని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్‌తో కలిసి వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో చాలామంది నల్లాలకు మోటర్లు పెడుతున్నారని, దీంతో మిగతా ప్రజలకు నీరు సరిగ్గా రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయన వెంట శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మురళి, వాటర్ సప్లై ఇన్‌స్పెక్టర్ వినీత్‌రాజ్, వార్డు అధికారులు రణదీప్, రాములు, పరశురాంరెడ్డి, సురేశ్, జవాన్ ఎల్లం ఉన్నారు.

మురుగు నీటితో కంపుకొడుతున్న హాస్టల్

శివ్వంపేట, సెప్టెంబర్ 21: శివ్వంపేటలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్ నుంచి వస్తున్న మురుగు నీటితో పరిసరాలు కంపుకొడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ మురుగు నీరు వాటర్‌ట్యాం కు, ఇండ్ల చుట్టూ పేరుకుపోతోంది. దీంతో దోమల బెడద ఎక్కువైందని, అనారోగ్యం బారిన పడుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

విద్యార్థులను క్రమం తప్పకుండా పంపించాలి

చిన్నశంకరంపేట, సెప్టెంబర్21: విద్యార్థులను క్రమం తప్పకుండా బడికి పంపించాలని తల్లిదండ్రులకు జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దీప్లా సూచించారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు చదువుతున్న తీరుపై వారికి వివరించారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, టీచర్లు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 21: పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగయ్య, వెంకట్రాంరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన పీఆర్సీ కమిటీ రిపోర్టు వెంటనే తెప్పించుకునే ఆలోచన చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఈనెల 20న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగులకు రెండు డీఏలు ప్రకటిస్తారని ఆశించిన ఉద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దుపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం, 317 జీవోపై మంత్రివర్గ ఉప సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా వాయిదా వేయడం పార్టీ చిత్తశుద్ధిని తెలియజేస్తున్నదన్నారు. డీఏలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.